జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
## కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
ఆదివారం 27-7-2025 పేజీలు : 8



42 శాతం రిజర్వేషన్లు
## పొందడం బీసీల హక్కు

మాజీ మంత్రి జీవన్ రెడ్డి

8 లో..



# అర్హులైన పేద ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి

పదేళ్లుగా ఎదురు చూస్తున్న రేషన్ కార్డుల కల నెరవేరింది

62 మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేసిన

రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

8 లో..

**జగిత్యాల అర్బన్,జులై 26, (ప్రజాజ్యోతి)** ధర్మపురి నియోజకవర్గంలోని పెగడపల్లి మండలంలో రాజరాజేశ్వర కళ్యాణ మండపంలో శనివారం రోజున అర్హులైన 4,468 లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులను జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తో కలిసి పంపిణీ చేశారు.గత పదేళ్లుగా ఎదురుచూస్తున్న రేషన్ కార్డుల కల నెరవేరిందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు.అదే విధంగా 62 మంది లబ్దిదారులకు 62,07,192 విలువగల రూపాయల కళ్యాణ లక్ష్మి చెక్కులను మంత్రి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గంలోని మండల పరిధిలో రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిర్వహించాలని ఆదేశించారు. అలానే రేషన్ కార్డు రాని వారు కంగారు పడాల్సిన పని లేదన్నారు.



ఆగస్టు 15 నాటికి రెవెన్యూ సదస్సు
# దరఖాస్తుల పరిష్కారం

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెండింగ్ రెవెన్యూ సదస్సుల దరఖాస్తులు డిస్పోజ్ చేసే వరకు రెవెన్యూ సిబ్బంది సెలవులు రద్దు

రెవెన్యూ శాఖ పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్

3 లో..



# కేజీ టూ పీజీ పాఠశాల ఆవరణలో ఆచార్య జయశంకర్ విగ్రహ ఏర్పాటు

- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

రాజన్న సిరిసిల్ల, జూలై-26, (ప్రజా జ్యోతి): గంభీరావుపేట మండల కేంద్రంలోని కేజీ టూ పీజీ పాఠశాల ఆవరణలో ఆచార్య జయశంకర్ విగ్రహ ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరం లో ఆచార్య జయశంకర్ విగ్రహ ఏర్పాటు పై నిర్వహించిన స్టాట్యూ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ జిల్లా ఎస్పీ మహేష్ బి గితే తో కలిసి పాల్గొన్నారు.

మిగతా 6లో...

# ఇల్లు కూలిన బాధితురాలికి ఆర్థిక సహాయం అందజేత

## కోనరావుపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు షేక్ ఫిరోజ్ పాషా

**కోనరావుపేట:జూలై.26(ప్రజాజ్యోతి):** మండలంలోని బావుసాయిపేట గ్రామానికి చెందిన వడ్లాల రామలక్ష్మి కి చెందిన పెంకుటిల్లు ఇటీవల కురుస్తున్న వర్షాలకు కూలడంతో ప్రభుత్వం ద్వారా వచ్చే తక్షణ సహాయం కింద నాలుగు వేల ఐదు వందల రూపాయల ఆర్థిక సహాయాన్ని కొనరావుపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు షేక్ ఫిరోజ్ పాషా అందజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తుందని అన్నారు వర్షాలకు ఇల్లు కూలిన నిరుపేదలకు ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రభుత్వం ద్వారా న్యాయం చేస్తానని మాట ఇచ్చారని తెలిపారు ఇందులో కాంగ్రెస్ పార్టీ




జిల్లా కార్యదర్శి నందు గౌడ్ గ్రామ శాఖ అధ్యక్షులు ఎక్కలదేవి శ్రీనివాస్ లు ఉన్నారు.

# అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్

## రూ.9 కోట్లతో యూనివర్సిటీలో మొదటి అంతస్తు నిర్మాణం

## రూ.2.10 కోట్లతో అంతర్గత పైప్ లైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన



**కరీంనగర్ బ్యూరో,జులై 26 ,ప్రజాజ్యోతి:** శాతవాహన యూనివర్సిటీలో పలు అభివృద్ధి పనులను మంత్రి పొన్నం ప్రభాకర్ శనివారం ప్రారంభించారు,శాతవాహన యూనివర్సిటీ లోని పరిపాలన విభాగం మొదటి అంతస్తుకు రూ.9 కోట్లు వ్యయం,యూనివర్సిటీ లో అంతర్గత నీటి సరఫరా పైప్ లైన్ ఏర్పాటుకు రూ.2.10 కోట్ల వ్యయంతో చేపడుతున్న పనులకు మంత్రి పొన్నం ప్రభాకర్ శంకుస్థాపన చేశారు,అనంతరం రెనోవేషన్ చేసిన ఆడిటోరియం ను ప్రారంభించారు,ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ శాతవాహన యూనివర్సిటీ మార్క్ ఫెడ్ చైర్మన్ గా ఉన్నప్పుడు ఈ స్థలాన్ని చూపెట్టి 200 ఎకరాలు సేకరించి 2008 వైఎస్సార్ హయాంలో శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు.అలాగే యూనివర్సిటీకి కాంపౌండ్ వాల్ నిర్మాణం పూర్తి చేసినట్లు పేర్కొన్నారు,శాతవాహన యూనివర్సిటీ కి పార్లమెంట్ సభ్యుడుగా ఉన్నప్పుడు ఫుడ్ అండ్ సైన్స్ కోర్సు తేవడం జరిగిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో విద్యా కు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు,శాతవాహన యూనివర్సిటీ కి ఫార్మసీ ,లా కాలేజి,ఇంజనీరింగ్ కాలేజి ఇటీవల వచ్చాయని జిల్లా మంత్రులు ,ఎమ్మెల్యేలు యూనివర్సిటీ అభివృద్ధికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు,శాతవాహన యూనివర్సిటీ తెలంగాణ లోనే అత్యున్నత స్థానం పొందేలా విద్యార్థులు , అధ్యాపకులు అందిపుచ్చుకోవాలని ఇప్పటికే 60 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం.. మార్చ్ లోపు ఇంకో 40 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తామని అన్నారు,శాతవాహన యూనివర్సిటీ మరింత అభివృద్ధి చేయడంలో ముందుంటామని అన్నారు,ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం,జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి,అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, వీసీ ఉమేష్ కుమార్ ,ఆర్టీఏ మెంబర్ పడాల రాహుల్,ఇతర ముఖ్య నేతలు,అధికారులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పై సామాజిక తనిఖీ

## - గ్రామాలలో జాబ్ కార్డులు కలిగిన వారందరికీ పనులు కల్పించాలి - ఏపీడి సత్యనారాయణ




**ముత్తారం జూలై ,26 (ప్రజా జ్యోతి):** మండలంలోని అన్ని గ్రామాలలో ప్రభుత్వం కూలీలకు ఉపాధి కల్పించడం కొరకు ప్రవేశపెట్టిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా ఏ.పీ.డీ సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన పనుల రికార్డులను శనివారం రోజున ఎం.పీ.డీవో కార్యాలయం ఆవరణలో నిర్వహించిన సామాజిక తనిఖీ ప్రజావేదికలో 0 1 ఏప్రిల్ 2024 నుండి 31 మార్చి 2025 వరకు 07 కోట్ల 31 లక్షలతో మండలంలోని 14 గ్రామాలలో జరిగిన ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. ఉపాధి హామీ పనులలో కూలీలకు రెండు కోట్ల 82 లక్షలు మెటీరియల్ కు నాలుగు కోట్ల 49 లక్షలు కేటాయించగా మండలంలోని 14 గ్రామాలలో జరిగిన పనులలో సోషల్ ఆడిట్ నిర్వహించరు 13,732/- రూపాయలు లబ్దిదారులకు చెల్లించనట్లు సామాజిక తనిఖీలు తేలడంతో వారి నుండి రికవరీ చేయాలని ఆదేశాలు జారీ చేశారు.అనంతరం ఏ పి డి సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామాలలో జాబ్ కార్డు కలిగిన వారందరికీ పనులు కల్పించాలని అర్హత కలిగిన వారికి జాబ్ కార్డులు అందించాలని ఆదేశించారు. పనులు జరిగిన వెంటనే మెజర్మెంట్ తో రికార్డులు నమోదు చేసి ఆన్లైన్ చేయాలని సూచించారు మండలంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఫీల్డ్ అసిస్టెంట్లు ఉపాధి హామీ సిబ్బంది నిత్యం పర్యవేక్షిస్తూ ఉండాలని తెలిపారు ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ విజన్స్ ఆఫీసర్ కొమురయ్య శరత్ కుమార్ ఎంపీడీవో సురేష్ ఎపిఓ దయామని టెక్నికల్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి నిరసన సెగ

## ముఖ్యమంత్రి కి వ్యతిరేకంగా నినాదాలు



**ఇల్లందకుంట,జూలై26( ప్రజాజ్యోతి ):** ఇల్లందకుంట మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపీపీ సరిగొమ్ముల పావని - వెంకటేష్, జమ్మికుంట మాజీ మార్కెట్ చైర్మన్ పోల్నేని సత్యనారాయణ రావు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం కు ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం టిఆర్ఎస్ నాయకులు కేసీఆర్ కేటీఆర్ హరీష్ రావులపై అసత్యపు ఆరోపనాలు చేస్తూ కేసులు పెట్టడం జరుగుతుందని ఎలాంటి కేసులకు భయపడకుండా ప్రభుత్వంపై తిరగబడుతున్న హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి రైతులకు ఇటు ప్రజలకు వెన్నుదన్నుగా ఉండి పోరాటం చేస్తుంటే ముఖ్యమంత్రి పైన ఆరోపణ చేస్తున్నాడని కుట్రలు పన్నీ కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మలు దాహనం ఇస్తున్న కాంగ్రెస్ నాయకులను హెచ్చరిస్తూ శనివారం ఇల్లందకుంట మండల కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటాన్ని దహనం చేస్తుండగా పోలీసులు అడ్డుపడ్డారు.. సన్న వడ్ల కు ఇచ్చే 500 బోనస్ ఇప్పటివరకు ఇవ్వలేదని మీరు ఇచ్చిన హామీలను ప్రశ్నిస్తుండగా బిఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు పెడుతున్నారని వారు అన్నారు.. ఇలాంటి కేసులకు భయపడే ప్రసక్తి లేదని ఎప్పటికప్పుడు ప్రశ్నించుకుంటు ఉంటామని ప్రజలకు రైతులకు అందుబాటులో ఉండుకుంటూ వారికి న్యాయం కోసం పోరాటం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పావని - వెంకటేష్, జమ్మికుంట మాజీ మార్కెట్ చైర్మన్ సత్యనారాయణ రావు, మాజీ ఎంపీటీసీలు పెద్ది కుమార్, ఓదెలు, మోటపోతుల ఐలయ్య, బిఆర్ఎస్ నాయకులు నేల్లీ శశికుమార్, భోగం మురళి, టిఆర్ఎస్వి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అరసాయనాలు వద్దు సేంద్రియాలు ముద్దు

**సైదాపూర్ జూలై 26 (ప్రజా జ్యోతి):** సైదాపూర్ మండలం ఎల్లంపల్లి గ్రామంలో(బి సి ఐ) ఉత్తమ పత్తి యాజమాన్య పథకం (%ఔబీఐ%) ప్రపంచ వన్యప్రాణి సంరక్షణ నిధి సహకారంతో నవ క్రాంతి రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. అసిస్టెంట్ ప్రొ మేనేజర్ రామారావు, బుల్లీ మమత మాట్లాడుతూ రైతులు తప్పకుండా మట్టి పరీక్ష చేసుకొని, సాయిల్ టెస్ట్ రిజల్ట్ ఆధారంగా ఎరువుల వినియోగించాలనీ, ముఖ్యంగా 4 ఆర్ పద్ధతిలో సరైన పోషకాన్ని, సరైన మోతాదులో, సరైన సమయంలో, సరైన ప్రదేశంలో వేసుకోవాలనీ, రైతులు గ్రామంలోని మట్టి పరీక్షల సమాచారాన్ని వినిగించుకోవాలనీ తెలపటం జరిగింది. రైతులు సేంద్రియ ఎరువులు మరియు జీవన ఎరువులు (పి. ఎస్. బి, కె. ఎం. బి సూడోమోనస్, బేవెరియా బసియా కాషాయలు అజ్ఞాస్త్రం, నీమస్త్రం, జీవామృతం, వావిలాల కాషాయం వంటివి వినియోగం పెంచాలనీ. పంట వైవిధ్యం పెంచేందుకు మరియు నేలని కప్పిఉంచేందుకు అంతరపంటలు, రక్షక, ఎర పంటలు సాగు చేయాలనీ, కాంప్లెక్స్ ఫర్టిలైజర్స్ వినియోగించరాదని తద్వారా బోరాన్, జింక్, మెగ్నీష్యం వంటి సూక్ష్మ పోషకలోపాలు ఏర్పడతాయని తెలపటం జంగింది. రైతులు డబల్యూ డి సి వాడుకోవాలని, పంట అవశేషాలను నేలలో కలియ దున్నటం. బయోచర్ గురించి తెలపడం జరిగింది.మెథడ్ డెమన్ స్ట్రేషన్ లో భాగంగా గ్రామం స్థాయి బీసీఐ రైతులందరికి వావిలాల కాషాయం తయారీ చేసి ఇవ్వడం జరిగింది. అత్యంత విషపూరిత పురుగుమందుల పైన అవగాహన కలిపించడం జరిగింది. ఈ కార్యక్రమం లో బీసీఐ సిబ్బంది తిరుపతి, రజిత, రాజు గ్రామ రైతులు పాల్గొన్నారు.



## తాంబుర్రతో యువ కళాకారులు

### -పురాతన కళలకు వారసత్వపు జీవం

ఎల్లారెడ్డిపేట్, జులై:26.ప్రజాజ్యోతి
పురాతన కళలకు వారసత్వంగా అందిపుచ్చుకున్న యువకులు తాంబూర్ర , తబలా పట్టుకొని కథ ద్వారా మోగిస్తూ అలరిస్తున్నారు. ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లిలో శనివారం ఇంటింటా తమ కళలనను ప్రదర్శిస్తూ ఆర్జిస్తున్నారు. దీంతో ఇంటి యజమానులు తమకు తోచిన కాడికి సమర్పించుకుంటున్నారు. ఏదేమైనా పూర్వీకుల నుంచి వచ్చిన బుర్రకథలను ప్రజల్లోకి తీసుకెళ్లడం గొప్పనే.



## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### తహశిల్దార్ సుజాత

ఎల్లారెడ్డిపేట,జూలై 26 ప్రజా జ్యోతి :రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల వ్యాప్తంగా భారీగా కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఉధృతంగా ప్రవహిస్తున్న వర్షాలతో పొంగిపొర్లుతున్న వాగులు వంకల వద్దకు ఎవరు వెళ్ళవద్దని తహసిల్దార్ సుజాత సూచించారు. శిధిలావస్థలో ఉన్న ఇళ్లలో ఉండవద్దని సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని తహసిల్దార్ ప్రజలకు తెలిపారు.. ఏమైనా అత్యవసరమైతే స్థానిక అధికారులను సంప్రదించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.



## యూరప్ ఖండంలోని అత్యంత ఎత్తైన శిఖరాన్ని అధిరోహించనున్న తండ్రి కొడుకులు

### .....జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### సే నో టు డ్రగ్స్ పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్




పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), జూలై 26:
యూరప్ ఖండంలోని అత్యంత ఎత్తైన శిఖరం మౌంట్ ఎల్బ్రోస్ 5642 మీ (18,150 అడుగుల) పర్వతాన్ని పెద్దపల్లి జిల్లాకు చెందిన తండ్రి కొడుకులు అధిరోహించనున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సే నో టు డ్రగ్స్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,9వ తరగతి చదువుతున్న వివేకానంద రెడ్డి, అతని తండ్రి మహిపాల్ రెడ్డి జూలై 28 న యూరప్ ఖండంలోని అత్యంత ఎత్తైన శిఖరం మౌంట్ ఎల్బ్రోస్ పర్వతారోహణకై బయల్దేరుతారని, దాదాపు 10 రోజుల పాటు జరిగే ఈ ప్రయాణంలో పర్వతాన్ని అధిరోహించి పర్వతంపై సే నో టు డ్రగ్స్, అనే పెద్దపెల్లి డిస్ట్రిక్ట్ అడ్మినిస్ట్రేషన్, తెలంగాణ రాష్ట్ర లోగో కలిగిన త్రివర్ణ పతాకం కలిగిన బ్యానర్ ని ప్రదర్శిస్తారని తెలిపారు.విద్యార్థి వివాకానంద రెడ్డి తన తండ్రి లెంకల మహిపాల్ రెడ్డి ఇంటర్నేషనల్ మౌంట్ నియర్ గిన్నిస్ వరల్డ్ రికార్డ్ హోల్డర్, మాజీ సైనికుడు అయినటువంటి వాళ్ల నాన్నగారి దగ్గరే శిక్షణ తీసుకోవడం జరిగింది, తన తండ్రి ఆధ్వర్యంలోనే పర్వతాన్ని విజయవంతంగా అధిరోహించి పెద్దపెల్లి జిల్లాకు, తెలంగాణ రాష్ట్రానికి గొప్ప పేరు ప్రఖ్యాతలు తీసుకొస్తానని ఈ సందర్భంగా వివేకానంద రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాల ద్వారా జామ్ తయారీ సెంటర్ ఏర్పాటు

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### ఎన్ ఐ ఎఫ్ టి ఈ ఎం ప్రాజెక్టు పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), జూలై 26:
మహిళా సంఘాల ద్వారా జామ్ తయారీ సెంటర్ ఏర్పాటుకు కార్యాచరణ తయారు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఎన్ ఐ ఎఫ్ టి ఈ ఎం ప్రాజెక్టు పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ తాటి ముంజలతో జామ్ తయారీ సెంటర్ మహిళా సంఘాల ద్వారా ఏర్పాటు చేసేందుకు కార్యాచరణ తయారు చేయాలని అన్నారు. జిల్లాలో ఎన్ని ఈత, తాటి చెట్లు ఉన్నాయి, దిగుబడి ఎంత అవుతుంది, జామ్ తయారీ సెంటర్ ఏర్పాటు వల్ల గీత కార్మికులకు ఎటువంటి లాభం కల్గుతుందో స్పష్టంగా అవగాహన కల్పించాలని అన్నారు. జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద 100 లీటర్ల తయారీ సెంటర్ లను 6 నెలల పాటు నడపాలని అన్నారు. ఈత చెట్లు అధికంగా ఉన్న ప్రాంతంలో సెంటర్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని, ఎక్సైజ్ సూపరిండెంట్ మహిపాల్ రెడ్డి , ఎల్.డి.ఎం. వెంకటేష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి నియోజకవర్గానికి వస్తే భౌతిక దాడి తప్పదు

### టిపిసిసి సభ్యులు పత్తి కృష్ణారెడ్డి.

జమ్మికుంట, జూలై 26 ( ప్రజాజ్యోతి ) :
బీసీ రిజర్వేషన్ కోసం ఆరాటపడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు మంత్రుల పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ రాజకీయ పబ్బం గడుపుకుంటున్న ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నియోజకవర్గానికి వస్తే భౌతికదాడి తప్పదని పీసీసీ మెంబర్ పత్తి కృష్ణారెడ్డి అన్నారు. జమ్మికుంట పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారం కోల్పోయిన కేటీఆర్ కావాలనే కౌశిక్ రెడ్డికి బిస్కెట్లను విసురుతూ అనుచిత వ్యాఖ్యలు చేయిస్తున్నారని, సినీ హీరోయిన్ల ఫోన్లు టాపింగ్ చేసి కేటీఆర్ వేధింపులకు పాల్పడ్డారని అలాంటి నాయకుడి మాటలు విని ఇష్టారాజ్యంగా మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు. కుటుంబ సభ్యులమంతా కలిసి ఓటు వేయకపోతే చనిపోతామని నియోజకవర్గ ప్రజలను ప్రాధయపడ్డారని ఆ విషయం మరిచిపోవద్దని , కౌశిక్ రెడ్డి రౌడీ చరిత్ర ప్రతి ఒక్కరికి తెలుసునని పేర్కొన్నారు. మహిళలు ఓటు వేస్తే గెలిచిన కౌశిక్ రెడ్డి నేడు అదే మహిళలను కించపరిచే విధంగా మాట్లాడడం దూరంగా ఉందని సభ్య సమాజం తలదించుకునే విధంగా ఎమ్మెల్యే పనితీరు ఉందని ఆయన ఆరోపించారు.ఇదే తరహాలో మళ్లీ పునరావతమైతే సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందకుంట దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు, అర్థిదారుల సంఘం అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వరరావు, మార్కెట్ డైరెక్టర్ మానుపాటి సూర్య ఇల్లందకుంట మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కోడం రజిత, జమ్మికుంట మండల మహిళా అధ్యక్షురాలు తోట స్వప్న మాజీ జెడ్పిటిసి అరుకాల వీరేశలింగం రాచపల్లి రమేష్ మంద అశోక్ నాయకులు సలీం తదితరులు పాల్గొన్నారు.




## ఆగస్టు 15 నాటికి రెవెన్యూ సదస్సు దరఖాస్తుల పరిష్కారం

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### పెండింగ్ రెవెన్యూ సదస్సుల దరఖాస్తులు డిస్పోజ్ చేసే వరకు రెవెన్యూ సిబ్బంది సెలవులు రద్దు

### రెవెన్యూ శాఖ పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి, జూలై 26:
ఆగస్టు 15 నాటికి రెవెన్యూ సదస్సు దరఖాస్తులను పూర్తి స్థాయిలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రెవెన్యూ శాఖ పై అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన భూ సమస్యల దరఖాస్తుల పరిష్కారం, భూ భారతి దరఖాస్తుల, ప్రజావాణి దరఖాస్తులు, మీ సేవా దరఖాస్తులు, , రేషన్ కార్డు దరఖాస్తుల సర్వే పై కలెక్టర్ సమీక్ష నిర్వహించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, రెవెన్యూ సదస్సులో ప్రజల నుంచి భూ సమస్యల పై వచ్చిన ప్రతి దరఖాస్తు ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. భూ సమస్యల దరఖాస్తుల డిస్పోజల్ చాలా నెమ్మదిగా ఉందని కలెక్టర్ తెలిపారు. సాధా బైనామా దరఖాస్తులు కూడా వెరిఫికేషన్ చేసి పెట్టుకోవాలని, హై కోర్టు నుంచి అనుమతి రాగానే సదరు దరఖాస్తుల పరిష్కరించేందుకు సిద్ధంగా పెట్టుకోవాలని అన్నారు. ఆగస్టు 15 నాటికి భూ భారతి దరఖాస్తులను పూర్తి స్థాయిలో డిస్పోజ్ చేయాలని, ఇక నుంచి జిల్లాలో రెవెన్యూ సిబ్బంది సెలవు రోజుల్లో కూడా పని చేయాలని కలెక్టర్ తెలిపారు. మనం తిరస్కరించే ప్రతి దరఖాస్తుకు ఖచ్చితమైన కారణం ఉండాలని, సదరు వివరాలు దరఖాస్తు దారుడికి సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. రాబోయే 15 రోజులు రెవెన్యూ శాఖ అధికారులు చాలా కీలకంగా పరిగణించాలని అన్నారు. నూతన ఆర్వోఆర్ భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం అర్హత ఉన్న ప్రతి దరఖాస్తు పరిష్కరించాలని అన్నారు. మనమే రెవెన్యూ సదస్సులు నిర్వహించి దరఖాస్తులు తీసుకుని తిరస్కరిస్తే అనవసరంగా అసంతృప్తి వస్తుందని, అర్హత ఉన్న ప్రతి దరఖాస్తు తప్పనిసరిగా పరిష్కరించాలని, తిరస్కరించే దరఖాస్తులు ఏదైనా డాక్యుమెంట్ ఉంటే ఆమోదించే పరిస్థితి ఉంటే వాటిని ఫాలో అప్ చేయాలని అన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, సురేష్, తహసిల్దార్ లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు .



# విద్య ద్వారా మాత్రమే పేదరికం నిర్మూలన సాధ్యం

- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- సిరిసిల్ల జిల్లా కలెక్టర్ పని తీరు ప్రశంసించిన బీసి, రవాణా శాఖ మంత్రి
- రహింఖాన్ పేట గ్రామంలో తెలంగాణ మోడల్ స్కూల్ లో ఆన్ లైన్ తరగతులను ఎమ్మెల్యే తో కలిసి ప్రారంభించిన జిల్లా కలెక్టర్






**సిరిసిల్ల (ఎల్లారెడ్డిపేట)జులై:26 ప్రజా జ్యోతి :** విద్య ద్వారా మాత్రమే పేదరికంను నిర్మూలించవచ్చని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు.ఇల్లంతకుంట మండలం రహింఖాన్ పేట గ్రామంలో తెలంగాణ మోడల్ స్కూల్ లో ఆన్ అకాడమీ ద్వారా ఆన్ లైన్ తరగతులను స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణతో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ప్రారంభించారు.మాడల్ స్కూల్ లో విద్యార్థులకు కలెక్టర్, ఎమ్మెల్యే మ్యాథ్స్, తెలుగు, అకౌంటింగ్ ఇంగ్లీష్ పాఠాలను బోధించారు. విద్యార్థులకు పలు ప్రశ్నలు అడిగి వారి నుండి సమాధానాలు రాబట్టారు.కిచెన్ షెడ్డు ను పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం రుచిగా వండి వడ్డించాలని తెలిపారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో ఏ జిల్లాలో లేనివిధంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో కలెక్టర్ చోరువతో ప్రత్యేకంగా ఆన్ అకాడమీ ద్వారా ఆన్ లైన్ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారని తెలుసుకున్న బీసి రవాణా శాఖ మంత్రి వర్యులు పోన్నం ప్రభాకర్ సిరిసిల్ల జిల్లా కలెక్టర్ ను ఫోన్ ద్వారా అభినందించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ,విద్య ద్వారా మాత్రమే పేదరికం తగ్గిపోతుందని బలంగా విశ్వసిస్తూ పేదలు అధికంగా ఉండే ప్రభుత్వ విద్యా సంస్థల్లోనే పిల్లలకు పోటీ పరీక్షల రాసేందుకు ఆన్ లైన్ తరగతుల ద్వారా మంచి శిక్షణ ఉచితంగా అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఆన్ లైన్ తరగతుల్లో దేశంలోని నిపుణులైన టీచర్లచే పిల్లలకు బోధన జరుగుతుందని, ఢీల్లీ లో విద్యార్థులకు అందే శిక్షణ నేడు సాంకేతికతను వినియోగించుకుని మన సిరిసిల్ల జిల్లాలోని పిల్లలకు కూడా అందిస్తున్నామని అన్నారు. ప్రతి రోజు కనీసం 2 గంటల పాటు ఆన్ లైన్ కోచ్చింగ్ తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. విద్యార్థి జీవితంలో 10,11,12వ తరగతులు 3 సంవత్సరాలు చాలా కీలక సమయమని, దీనిని సద్వినియోగం చేసుకుంటే జీవితం బాగుంటుందని అన్నారు.ముఖ్యమైన పాఠ్యాంశాలలో బేసిక్స్ ఇంటర్ లో ప్రారంభం అవుతాయని అన్నారు. కాలిక్యులస్, ఆర్గానిక్ ఫార్మింగ్, ఎలక్ట్రో మ్యాగ్నెటిసమ్ వంటి ముఖ్యమైన పాఠ్యాంశాలను కాన్సెప్ట్ పక్కాగా నేర్చుకోవాలని అన్నారు. ఆన్ లైన్ తరగతులలో మన సందేహాలను నివృత్తి చేసుకునే అవకాశం ఉందని, ప్రతి విద్యార్థి తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.విద్యార్థులకు ఏదైనా ఇబ్బందులు ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకుని వస్తే సత్వరమే పరిష్కరిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ప్రభుత్వం కల్పించిన ఆన్ లైన్ తరగతులు శిక్షణ సౌకర్యం విద్యార్థుల సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం విద్యా, వైద్య రంగాలకు పెద్దపీట వేస్తూ పేదల విద్యకై నిరంతరం కృషి చేస్తూ పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తుందని అన్నారు. సిరిసిల్ల జిల్లాలో పిల్లలకు ఆన్ లైన్ తరగతుల ద్వారా ప్రవేశ పరీక్షలకు ఉచితంగా శిక్షణ అందించేందుకు కలెక్టర్ ప్రత్యేక చోరువ చూపారని అన్నారు. మోడల్ స్కూల్లో విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలను పూర్తి స్థాయిలో వినియోగించుకొని విజయవంతం కావాలని ఎమ్మెల్యే విద్యార్థులకు సూచించారు. శనివారం, ఆదివారం, సెలవు రోజుల్లో కూడా విద్యార్థులు కొంత సమయం చదువు కోసం వెచ్చించాలని అన్నారు. గ్రాడ్యుయేషన్ మంచి కళాశాలలో చేసేందుకు ప్రవేశ పరీక్ష రాయాల్సి ఉంటుందని అన్నారు. ప్రస్తుతం బాగా చదువుకుంటేనే జీవితం బాగా ఉంటుందని అన్నారు. అనంతరం పాఠశాలలో మోటర్ సమస్య ఉందని కలెక్టర్ దృష్టికి అధికారులు తీసుకొని రాగా, అవసరమైన 1.5 హెచ్.పి మోటర్ , ఇతర అవసరాలకు, మరమ్మతులకు, సమస్యలు పరిష్కారానికి నిధులను మంజూరు చేస్తామని తెలిపారు.అనంతరం దివ్యాంగుల ఆర్థిక పునరావాసం క్రింద డి.భాగ్యలక్ష్మి , ఇల్లంతకుంట బ్యాంగిల్ స్టోర్స్ కంగన్ హాల్ పెట్టుకోవడం కోసం రూపాయలు 50,000 నాన్ బ్యాంకింగ్ 100% సబ్సిడీతో కూడిన లోన్ మంజూరు చేసి చెక్ అందచేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి వినోద్ కుమార్ జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం తాసిల్దార్ ఎంపీడీవో కళాశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు విద్యార్థులు, స్థానిక నాయకులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల క్రయ విక్రయాలను ఆధార్ కార్డుతో ఎంట్రీ చేయాలి : జిల్లా కలెక్టర్



జగిత్యాల అర్బన్,జులై 26, (ప్రజాజ్యోతి) ఎరువుల క్రయ విక్రయాలకు సంబంధించిన రికార్డులను తప్పనిసరిగా ఆధార్ కార్డుతో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు.శనివారం రోజున ధర్మపురి నియోజకవర్గంలోని పెగడపల్లి మండలం కేంద్రంలోని ప్యాక్స్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ యూరియా, ఇతర ఎరువుల స్టాక్ వివరాలను, ఎరువుల సరఫరా పై యూరియా ప్రతీ రైతుకి ఎన్ని బస్తాలు సరఫరా చేస్తున్నారో పరిశీలించి వారి యొక్క భూమి వివరాలను తనిఖీ చేశారు. ప్రస్తుతం రైతులు వేసిన పంటకు అవసరమైన యూరియాను మాత్రమే సరఫరా చేయాలని అధికారులకు సూచించారు. ఎవరికైనా ఎక్కువ మొత్తంలో యూరియా బస్తాలు పంపిణి చేసినట్లయితే అట్టి సొసైటీ సిబ్బంది పై మరియు వ్యవసాయ శాఖ సిబ్బందిపై కఠిన చర్యలు తప్పని అధికారులను ఆదేశించారు.కలెక్టర్ వెంట జగిత్యాల ఆర్డీఓ మధు సుధన్, జిల్లా సహకార అధికారి మనోజ్ కుమార్, తహశీల్దార్ రవీందర్, ఎంపిఓ శ్రీకాంత్, పాక్స్ కార్యదర్శి గోపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలి

### ప్రజలు రైతులు సెస్ సిబ్బందికి సహకరించాలి

### కోనరావుపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు షేక్ ఫిరోజ్ ఫాష



**కొనరావుపేట:జూలై.26(ప్రజా జ్యోతి)** :గత మూడు రోజులుగా విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో కోనరావుపేట మండలంలోని విద్యుత్ వినియోగదారులు,మండల ప్రజలు ముఖ్యంగా రైతులు అప్రమత్తంగా ఉండాలని కోనరావుపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు షేక్ ఫిరోజ్ ఫాష కోరారు.రైతులు వ్యవసాయ మోటర్ల దగ్గరకు వెళ్ళినప్పుడు తగిన జాగ్రత్తలు పాటించాలని అలాగే ఇళ్ళలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కు గురికాకుండా ముందు జాగ్రతలు వహించాలని, తడిచేతులతో స్విచ్ బోర్డులు ముట్టవద్దని,వర్షం పడుతున్నప్పుడు విద్యుత్ పరికరాల విషయంలో జాగ్రత్తగా ఉండాలని, ఉరుములు,మెరుపులు వచ్చినప్పుడు విద్యుత్ పరికరాలను చేతితో తాకవద్దని,విద్యుత్ సమస్య ఉత్పన్నమవుతే స్థానిక సెస్ సిబ్బందికి సమాచారం అందించి సెస్ అధికారులకు సహకరించాలని కోరారు.

## లయన్స్ క్లబ్ జగిత్యాల వారిచే ఉచిత నేత్ర వైద్య శిబిరం



**జగిత్యాల రూరల్, జులై 26, ప్రజాజ్యోతి:** లయన్స్ క్లబ్ ఆఫ్ జగిత్యాల రిజియన్ 6 జోన్ 2 వారి ఆధ్వర్యంలో రేకుర్తి కంటి వైద్య ఆసుపత్రి మరియు పద్మ శాలి సేవా సంఘం, జగిత్యాల వారి సహకరాలతోఉచిత నేత్ర వైద్య శిభిరమునుశ్రీ భక్త మార్కండేయ దేవాలయము, తేది 2025 జులై 24 గురువారం నాడు పద్మశాలి సేవా సంఘం ఆవరణలో నిర్వహించారు అధ్యక్షులు వడ్లగట్ట శంకర్ మాట్లాడుతు, రేకుర్తి కంటి ఆసుపత్రి నుండి అనుభవజ్ఞులు అయిన డాక్టర్లు వచ్చి దాదాపు 100 మంది కంటి చూపు సరిగా లేని వారికి మరియు కంటి శుక్లాలు ఉన్న వారి పరీక్షించితే అందులో 35 మందికి కంటి శుక్లాలు ఉన్నట్టు గుర్తించడం జరిగింది వారిని కరీంనగర్ రేకుర్తి కంటి ఆసుపత్రికి తీసుకెళ్లి వీరితో పాటు వీరి సహాయకులకు ఉచిత బస్సు సౌకర్యం తో పాటు ఉచిత భోజన సౌకర్యం కల్పించి రేకుర్తి తీసుకెళ్లి ఉచితంగా ఆపరేషన్ చేయించి మళ్లీ జగిత్యాల్ కు 2025 జులై 26 శనివారం రోజున తీసుకురావడం జరిగింది అని తెలిపారు, మున్ముందు పెట్ట బోయే ఉచిత నేత్ర వైద్య శిభిరమును అందరు ఉపయోగించు కోవాలని కోరారు. యిట్టి కార్యక్రమములో ప్రధాన కార్యదర్శి గుండేటి గంగాధర్, కోశాధికారి సామల్ల శ్రీ హరి, చార్టర్ అధ్యక్షులు శ్రీరాముల సుదర్శన్, తాటిపాముల వినోద్ కుమార్, ప్రోగ్రాం చేర్ పర్సన్స్ వడ్ల గట్ట గోపి, దొపటి దేవదాసు, ముల్లె రాజ్ కుమార్, పాల్గొన్నారు.

## రేపు సబ్ పోస్టాఫీస్ నందు ఆధార్ క్యాంపు ఏర్పాటు

**మహాముత్తారం,జూలై 26. ప్రజాజ్యోతి:** మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటుచేసిన సబ్ పోస్టాఫీస్ నందు సోమవారం ఆధార్ క్యాంపు ఏర్పాటుచేయడం జరుగుతుందని పోస్ట్ మాస్టర్ బుర్రి శ్రీనివాస్ తెలిపారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉంటారని అన్నారు.ఆధార్ లో మార్పులు చేర్పులు మరియు నూతన ఆధార్ కావాల్సిన వారు ఈసదవకాశాన్ని వినియోగించుకోవాలని పోస్ట్ మాస్టర్ బుర్రి శ్రీనివాస్ సూచించారు.

## కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను సందర్శించిన పోలీస్ కమిషనర్




**కరీంనగర్ క్రైం,జులై 26 ,ప్రజాజ్యోతి:**కరీంనగర్ మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను శనివారం కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ వర్షాల కారణంగా నగరంలోని కొన్ని ప్రాంతాల్లో కాలువలు ఉప్పొంగి రోడ్లపైకి వర్షపు నీరు చేరి ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజలకు అసౌకర్యం కలగకుండా ఉండేందుకు కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ద్వారా రోడ్లపై పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. ఎక్కడైనా సమస్య తలెత్తిన వెంటనే ట్రాఫిక్ సిబ్బంది ఆ ప్రదేశానికి చేరుకుని తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కరీముల్లాఖాన్,కమిషనరేట్ కంట్రోల్ రూమ్ ఇన్స్పెక్టర్ ఓ వెంకటేష్, కమాండ్ కంట్రోల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుడిని పరామర్శించిన నాయకులు



**ఎల్లారెడ్డిపేట, జూలై: 26 ప్రజా జ్యోతి :**
ఎల్లారెడ్డిపేట మండలం రాజన్నపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పాతూరు భూపాల్ రెడ్డి తల్లి గతవారం అనారోగ్యంతో హైదరాబాదులో మృతి చెందింది. ఎల్లారేపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం పాతూరు భూపాల్ రెడ్డి కుటుంబ సభ్యుల్ని హైదరాబాదులో హైదరాబాదులో వారి ఇంటిలోనే భూపాల్ రెడ్డితో పాటు వారి సోదరులు రామ్ గోపాల్ రెడ్డి రమేష్ రెడ్డిలను పరామర్శించారు పరామర్శించిన వారిలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాటి రామ్. రెడ్డి డైరెక్టర్ మండే శ్రీనివాస్ యాదవ్ రాజన్నపేట మాజీ సర్పంచ్ ముక్క శంకర్ ఎల్లారెడ్డిపేట మాజీ సర్పంచ్ నేవూరి వెంకట్ రెడ్డి లు ఉన్నారు.

## కేంద్ర ప్రభుత్వంలో ఉద్యోగం సాధించిన యువకుడిని సన్మానించిన మాజీ సర్పంచ్



**వీణవంక జులై 26:(ప్రజా జ్యోతి) :**
వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన పోతుల చంద్రయ్య-ఇందిర దంపతులు కూలీ పనులు చేస్తూ తమ ముగ్గురు సంతానాన్ని తమలాగ కష్టపడకుండా మంచి ప్రయోజకులుగా చెయ్యాలనే ఉద్దేశంతో కష్టపడి చదివించగా తల్లి దండ్రుల కష్టాన్ని అర్థం చేసుకున్న ముగ్గురు పిల్లలు వారి కష్టాన్ని వృధా చేయకుండా కొంత కాలం క్రితం కూతురు,కొడుకు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించగా మరో కుమారుడు అజయ్ కూడా ఇటీవల నిర్వహించిన సిఆర్పిఎఫ్ ఉద్యోగ నియామకాల్లో అసిస్టెంట్ కమాండర్ గా ఉద్యోగం సాధించిగా ఈ రోజు రెడ్డిపల్లి మాజీ సర్పంచ్ పోతుల నర్సయ్య తల్లిదండ్రులను అజయ్ ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు ఇట్టవేన రాజయ్య,ఎలుబాక రాజయ్య,సతీష్,కటుకోజుల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# మురుగు కాలువల్లో చెత్త వేయవద్దు

### -రామగుండం కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్-వెంకట స్వామి

**గోదావరిఖని , జులై 26(ప్రజా జ్యోతి) :**
మురుగు నీటి కాలువల్లో చెత్త వేయవద్దని రామగుండం కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి ప్రజలను కోరారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా శనివారం కార్పొరేషన్ లోని వివిధ డివిజన్ లలో చేపట్టిన మురుగు నీటి కాలువల్లో పూడిక తీత పనులను ఆయన పర్యవేక్షించారు. స్థానికులకుఅవగాహన కల్పించారు. పరిసరాలలో నివసిస్తున్నవారు కాలువ లో చెత్త,ప్లాస్టిక్ కవర్లు వేయడం వలన మురుగునీరుసాఫీగాప్రవహించకుండాఅడ్డుపదాటుతుందని,వర్షాకాలంలో వరదలతో పాటు నిత్యం చుట్టు ప్రక్కల దుర్గంధం వ్యాపిస్తుందన్నారు. ప్రజలు సహకరించి కాలువలు,రోడ్లపై చెత్త వేయకుండా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. స్థానిక గాంధీ నగర్ లోని గోశాలను సందర్శించారు. మున్సిపల్ వాహన సేవలు ఉపయోగించుకొని కంపోస్టు యార్డ్ కు వ్యర్థాలు తరలించాలని నిర్వాహకులకు సూచించారు. విలీన గ్రామమైన లింగా పూర్ లో ప్రత్యేక పారిశుద్ధ్య పనులతో పాటు రోడ్ల పక్కన పెరిగిన తుమ్మ చెట్లు,పొదలను తొలగించి శుభ్రం చేశారు. ఫైవ్ ఇంక్ లైన్ బస్



స్టాప్ ఆక్రమించిన వారిని ఖాళీ చేయించి ఆవరణ అంతా శుభ్రం చేయించి ప్రయాణికులకు ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దారు. ఐ డి ఎస్ ఎం టి షాపింగ్ కాంప్లెక్స్ వెనుక పెద్ద కాలువ శుభ్రం చేశారు. ఈ కార్యక్రమాల్లో సానిటరీ ఇన్స్పెక్టర్లు నాగ భూషణం,కిరణ్,మెప్మాసిఓలు ప్రియ దర్శిని,శమంతకమణి,వార్డు అధికారులు,ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్,ఆర్ పి లు,స్వశక్తి మహిళలు,సానిటరీ జవాన్లు పాల్గొన్నారు.

# ఎరువుల బస్తాలు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు

### -డి సి ఓ రామకృష్ణ

**కొనరావుపేట:జూలై.26(ప్రజా జ్యోతిః**
రైతుల అవసరాల మేరకు ప్రభుత్వం ఎరువుల సరఫరా చేపడుతోందని, కృత్రిమ కొరత సృష్టించినా, అధిక ధరలకు అమ్మినా కఠిన చర్యలు తీసుకుంటామనీ డిసిఓ రామకృష్ణ అన్నారు కోనరావుపేట మండలం కొలనూరు గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో డి సి ఓ రామకృష్ణ తో కలిసి మండల వ్యవసాయ అధికారి సందీప్ తనిఖీ చేపట్టారు కాంప్లెక్స్ ఎరువులు కావలిసిన రైతులు మీకు దగ్గరలోని సొసైటీలలో , ప్రైవేట్ ఎరువుల దుకాణాల్లో తీసుకోవచ్చని రైతులకు ప్రస్తుతం అవసరమైన పరిమాణంలో మాత్రమే ఎరువులు కొనుగోలు చేయాలని, ముందస్తుగా నిల్వ చేసుకోవద్దని అన్నారు వ్యాపారులెవరైనా కాంప్లెక్స్ ఎరువుల ధరలు హెచ్చుతగ్గులు ఆసరాగా చేసుకొని ఎం ఆర్ పి కంటే అధిక ధరలకు విక్రయిస్తే రైతులు వ్యవసాయ అధికారులకు ఫిర్యాదు చేయాలని తెలిపారు నానో యూరియా, డిఏపిని రైతులు అన్ని పంటలపై ఉపయోగించవచ్చని, పంట పెరుగుదల నాణ్యమైన అధిక దిగుబడులకు సహాయపడుతుందని, నేల నీరు,





వాయు కాలుష్యాన్ని తగ్గిస్తుందని సూచించారు.

# ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం



**వీణవంక జూలై 26:(ప్రజా జ్యోతి) :**
హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఆదేశాల మేరకు వీణవంక మండల కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు మండల కేంద్రం లో నిరసన తెలిపి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. మరోసారి ఇలాంటి తప్పడు వ్యాఖ్యలు చేయకుండ నోరు అదుపులో పెట్టుకోకుంటే ఇక మీదట గ్రామాలలో తిరుగననీయంకౌశిక్ రెడ్డి ఖబర్దార్ అని హెచ్చరిస్తూ నినాదాలు చేశారు. బేషరత్ గా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పకపోతే నియోజకవర్గంలో తిరుగనీయకుండా తరిమికొడతామని హెచ్చరించడం జరిగింది, ఆధారాలు లేకుండా అనుచిత వ్యాఖ్యలు చేసిన కౌశిరెడ్డి పై వెంటనే కేసు నమోదు చేయాలని వీణవంక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగింది. వెంటనే కేసు నమోదు చేయాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కోరడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి,మాజీ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్,మాజీ సర్పంచ్ లు గంగాడి తిరుపతి రెడ్డి,మ్యాక వీరయ్య,పంజాల సతీష్, నాయకులు కంకణాల జగదీశ్వర్ రెడ్డి,ఉయ్యాల నాగరాజ్,మార్కెట్ డైరెక్టర్లు కామిడి శ్రీపతి రెడ్డి,మాదాసు సునీల్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పోతరవీణ సతీష్,ప్రధాన కార్యదర్శి చింతల హరీష్ రెడ్డి,ఒరేం అఖిల్,అందె కుమార్,బావు రాకేష్ మ్యాడగొని శ్రీనివాస్ అవాల, రామకృష్ణ,చేపూరి రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మాణఆలస్యం అధికారుల నిర్లక్ష్యమే

## -పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), జూలై 26:** రామగుండం పారిశ్రామిక పట్టణంలో కేంద్ర ప్రభుత్వ ఆమోదంతో మంజూరైన ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మాణం ఇంకా ప్రారంభం కాకపోవడంపై పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే 100 కోట్ల రూపాయల నిధులు కేటాయించి ముందుకు వచ్చిన, జిల్లా పరిపాలన మాత్రం ఈ ప్రాజెక్టును పట్టించుకోకపోవడం బాధాకరం అని ఆయన అన్నారు. ఈ అంశాన్ని ఎంపీ వంశీ పార్లమెంటులో ప్రస్తావిస్తూ, జిల్లా కలెక్టర్ నిర్లక్ష్యం వల్లే ఈ ప్రాజెక్టు నత్తనడకన సాగుతోందని ఆరోపించారు. పారిశ్రామిక ప్రాంతమైన రామగుండంలో వేలాది మంది కార్మికులు ఉన్నప్పటికీ...ప్రాథమిక హెల్త్ సెంటర్ మినహా ఎటువంటి మెరుగైన వైద్య సదుపాయాలు లేవు. అనారోగ్యంతో బాధపడే కార్మికులు హైదరాబాద్ దాకా వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈఎస్ఐ ఆసుపత్రి కోసం కేంద్రం నిధులు ఇచ్చినా...కలెక్టర్ అలసత్వం చూపడంతో నిర్మాణం మొదలు కాకపోవడం దురదృష్టకరం అని అన్నారు. ఇప్పటికైనా జిల్లా పరిపాలన సక్రమంగా స్పందించి ప్రాజెక్టును ముందుకు తీసుకురావాలన్నారు"ఆసుపత్రి నిర్మాణం పూర్తయ్యే వరకు నా పోరాటం ఆగదు" అని ఢిల్లీలో ఎంపీ వంశీకృష్ణ గళం విప్పారు.

# బురదమయమై చెడిపోయిన రోడ్డు నడవని బస్సులు




కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి జూలై 26ః కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని కిష్టంపేట్ మీర్జంపేట్ గ్రామాల మధ్యలో గల రోడ్డు చెడిపోయి గురుదామయమై సుమారు నెలరోజుల నుండి బస్సులు నడవడం లేదని ఆయా గ్రామాల ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు జమ్మికుంట నుండి మండల కేంద్రమైన శ్రీరాంపూర్ నుండి గోదావరిఖని వరకు ఉదయం సాయంత్రం రోజుకు రెండు ట్రిప్పులు నడిచేది ఏ బస్సును ఆధారం చేసుకొని ఆయా గ్రామాల్లోని విద్యార్థులు పై తరగతులు చదువుకోవడానికి వెళ్లేవారు మండలానికి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు నిత్యవసర సరుకులకు ప్రభుత్వ కార్యాలయాలకు తరచూ వస్తుంటారు రోడ్డు బురద మయం కావడంతో గత నెలలో బస్సు ప్రమాదం తప్పింది రోడ్డు బాగు చేయాలని ఇటీవల బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో బురదమయం అయిన రోడ్డుపై నాటు వేసి నిరసన వ్యక్తం చేసి రోడ్డు బాగు చేసి బస్సులు నడిపించాలని డిమాండ్ చేశారు బస్సులు నడవకపోవడంతో విద్యార్థులు చదువులు మానేస్తున్నారు పలు అవసరాలరీత్యా మండల కేంద్రమైన కార్యాలయానికి వచ్చే వారు ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ బస్సులో ప్రయాణికులు ఎప్పుడు రద్దీతో ఉంటూ ఆర్టీసి పెక్కు ఆదాయాన్ని సమకూర్చుతుంది ప్రయాణికుల సౌకర్యార్థం కోట్లాది రూపాయలు వెచ్చించి రోడ్లు వేస్తున్న ప్రభుత్వం భూరుదామయం అయిన రోడ్డును బాగు చేయకపోవడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు చర్య తీసుకొని చెడిపోయిన రోడ్డును బాగు చేయాలని ఆయా గ్రామాల ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# కేజీ టూ పీజీ పాఠశాల ఆవరణలో ఆచార్య జయశంకర్ విగ్రహ ఏర్పాటు

## - కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**రాజన్న సిరిసిల్ల, జూలై-26, (ప్రజా జ్యోతి):** గంభీరావుపేట మండల కేంద్రంలోని కేజీ టూ పీజీ పాఠశాల ఆవరణలో ఆచార్య జయశంకర్ విగ్రహ ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరం లో ఆచార్య జయశంకర్ విగ్రహ ఏర్పాటు పై నిర్వహించిన స్టాట్యూ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ జిల్లా ఎస్పీ మహేష్ బి గితే తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో ఆచార్య జయశంకర్ చిత్రపటం ఉందని, అవకాశం ఉన్నచోట విగ్రహం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. గంభీర్ రావు పేట మండలం నమాజ్ చెరువు వద్ద ఆచార్య కొత్తపల్లి జయ శంకర్ విగ్రహ ఏర్పాటు గురించి చర్చించి ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం చెరువు ఎఫ్.టి.ఎల్ లో ఎటువంటి నిర్మాణాలు చేపట్టడానికి వీలు లేనందున జయశంకర్ విగ్రహం ఏర్పాటు కుదరదని కలెక్టర్ తెలిపారు. స్టాట్యూ కమిటీ సభ్యులు అంగీకారం మేరకు గంభీరావు పేట మండలంలో ఉన్న కేజీ టూ పీజీ పాఠశాల ఆవరణలో ఆచార్య జయశంకర్ విగ్రహ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నట్లు, దీనికి సంబంధించి అవసరమైన తదుపరి చర్యలను రోడ్లు భవనాల శాఖ అధికారులు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశం లో ఆర్%డ%బి ఈ నరసింహ చారి, ఈ.ఈ.పి.ఆర్. సుదర్శన్ రెడ్డి, ఈ.ఈ ఇరిగేషన్ కిషోర్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ఎమ్మెల్యే పై ఫిర్యాదు

## -సీఎం రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు




**ఎల్లారెడ్డిపేట,జూలై :26 :ప్రజా జ్యోతిః**
బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేశారని తనపై వివిధ సెక్షన్ లపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని రేవంత్ మిత్రమండలి అధ్యక్షులు గూడ విజయ్ రెడ్డి ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్లో ఎస్సై రాహుల్ రెడ్డికి శనివారం ఫిర్యాదు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ని ఇష్టం వచ్చినట్లు నానా బూతులు తిడుతున్నట్లు అందులో పేర్కొన్నారు. ఫిర్యాదు చేసిన వారిలో సాయి, ప్రేమ్, సోషల్ మీడియా కన్వీనర్ ఇలియాస్,బాబా,రాజేష్, తేజ షాకీర్,శ్రీకాంత్,హరికృష్ణ ఉన్నారు.

# విద్యార్థులకు మోడీ కానుక సైకిళ్లు పంపిన చేసిన కేంద్రమంత్రి బండి సంజయ్

## బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి




**జమ్మికుంట, జూలై26( ప్రజాజ్యోతి ):**
కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుకునే విద్యార్థినీ, విద్యార్థులందరికీ మోడీ కానుకగా కేంద్ర మంత్రి బండి సంజయ్ జన్మదినోత్సవం సందర్భంగా సైకిళ్ల పంపణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, ఆ కార్యక్రమంలో భాగంగానే జమ్మికుంట మండలంలోని విద్యార్థిని విద్యార్థులకు సైకిళ్లను శనివారం పంపిణీ చేసినట్లు బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. జమ్మికుంట రూరల్ లోనీ ప్రభుత్వ పాఠశాల 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గంగాడి కృష్ణారెడ్డి ముందుగా విద్యార్థిని విద్యార్థులకు సైకిల్లను పంపిణీ చేసి మాట్లాడారు. ప్రధానమంత్రి "నరేంద్రమోదీ కానుక" పేరుతో కేంద్ర మంత్రి బండి సంజయ్ స్వయంగా వివిధ సంస్థల నుండి సేకరించిన కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ(సీఎస్సార్) నిధులతో ఈ సైకిళ్లను కొనుగోలు చేసి పేద విద్యార్థులకు పంపిణీ చేస్తున్నారని తెలిపారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో దాదాపు 20వేల సైకిలను కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ విద్యార్థినీ విద్యార్థులకు అందజేసే మహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. పార్లమెంట్ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు మొత్తం 20 వేల సైకిళ్లను దశలవారీగా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వ స్కూళ్లలో చదువుకునే విద్యార్థినీ విద్యార్థులు పేద కుటుంబం నుండి వచ్చిన వాళ్లే అధిక శాతం ఉంటారని, ఆ పిల్లలు తమ ఇంటి నుండి స్కూల్ దాకా వెళ్లడానికి తగిన రవాణా సౌకర్యాల్లేక, ఆటోలు, బస్సులు వెళ్లే స్థోమత లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. విద్యార్థుల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని టెన్త్ బాలబాలికలకు రవాణా ఇబ్బంది ఉండకూడదనే సదుద్దేశంతో బండి సంజయ్ కుమార్ ప్రధాని మోదీ కానుకగా సైకిళ్లను పంపిణీ చేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సంపెల్లి సంపత్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, ఓబిసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, మండల ప్రధాన కార్యదర్శి పుల్లూరు ఈశ్వర్, మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు గిరవేణి ఐలయ్య యాదవ్, మండల కార్యదర్శి సమ్మయ్య, ఇల్లందు రాజమల్లు, బూత్ అధ్యక్షులు గుడ్ల రాజు, రవి, శ్రీను, రాకేష్, అలాగే ప్రధానోపాధ్యాయులు సమ్మయ్య, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల

# పట్ల అప్రమత్తంగా ఉండాలి

**ఆరోగ్య కేంద్రాలలో అవసరమైన మందులు**

**అందుబాటులో ఉంచుకోవాలి : జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**



**జగిత్యాల,జులై 26, (ప్రజాజ్యోతి)** వర్షాకాలం సీజనల్ వ్యాధులు పై జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. డెంగ్యూ, మలేరియా వ్యాధులు ప్రబలకుండా అవసరమైన మెడిసిన్ అందుబాటులో ఉంచుకోవాలని పేర్కొన్నారు. ఆరోగ్య కేంద్రం ఆవరణంలో పేషంట్ల గదులలో శుభ్రంగా ఉండేలా చూడాలి. పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు.శనివారం రోజున పెగడపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి ఓ.పి సేవలు, ఐపీ సేవలు, రికార్డ్స్ ల్యాబ్ రికార్డ్స్, ఐపీ రికార్డ్స్, మెడికల్ ఫార్మసి ఫీవర్ రిజిస్టర్ పరిశీలించి డాక్టర్లు తప్పనిసరిగా సమయపాలన పాటించాలని ఆదేశించారు.ఆసుపత్రిలో వైద్య సేవలను గురించి నేరుగా పేషెంట్లను అడిగి తెలుసుకున్నారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. రోజుకు ఎన్ని ఓ.పి.లను చూస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోని చుట్టుపక్కల ఖాళీ ప్లేస్ ఆవరణంలో పిచ్చి మొక్కలు ముండ్ల చెట్లు తొలగించి వెంటనే శానిటేషన్ చేపించాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ప్రమోద్ కుమార్, ఎమ్మార్వో, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ కార్యాలయంను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**జగిత్యాల,జులై 26, (ప్రజాజ్యోతి)**



శనివారం రోజున జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం తహసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ తెలంగాణ ప్రభుత్వం గత నెల కిందట నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన భూ సమస్యలపై ప్రతి దరఖాస్తు ను క్షుణ్ణంగా పరిశీలించి వచ్చే ఆగస్టు నెల 14 వరకు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా మీ సేవా సర్టిఫికెట్లను పెండింగ్ లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని సర్టిఫికెట్లను ప్రజలకు అందించవలసిందిగా అధికారులను ఆదేశించారు.కలెక్టర్ వెంట జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్, పెగడపల్లి మండల తహసిల్దార్,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## సిపీఆర్ ట్రైనింగ్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్




**జగిత్యాల టౌన్, జూలై 26,(ప్రజాజ్యోతి)**

జగిత్యాల నర్సింగ్ కళాశాలలో రోటరీ క్లబ్ జగిత్యాల, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ,ఆఫీ ప్రివెంటివ్ హెల్త్ క్లినిక్ సంయుక్తంగా నిర్వహిస్తున్న సిపీఆర్ ట్రైనింగ్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లిల్లీ మేరీ, రోటరీ క్లబ్ సభ్యులు మంచాల కృష్ణ సిరిసిల్ల శ్రీనివాస్,జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యులు టివి సూర్యం,బోడ్ల జగదీష్ రాజు,డా.సతీష్,డా.శ్రీకాంత్,డా.లవకుమార్,వైద్యులు,విద్యార్థులు,ప్రొఫెసర్ లు,అసిస్టెంట్ ప్రొఫెసర్ లు,తదితరులు పాల్గొన్నారు.

# కార్గిల్ విజయ్ దివస్ - భారత సైనిక వీరత్వానికి నిలువెత్తు స్మారకం!

**బియ్యల హరిచరన్ రావు జిల్లా స్కౌట్స్ అండ్ గైడ్స్ కమిషనర్**



**జగిత్యాల, జూలై 26, ప్రజాజ్యోతి**

భారత దేశ చరిత్రలో ఒక అక్షరంగా చెరగని తేది జులై 26 రోజు మన దేశం గర్వపడే రోజు. దేశ భద్రత కోసం ప్రాణాలను అర్పించిన భారత సైనికుల విజయగాథకు గుర్తుగా ప్రతి సంవత్సరం జూలై 26న "కార్గిల్ విజయ్ దివస్" జరుపుకుంటాం. ఇది కేవలం ఒక విజయ దినోత్సవం కాదు, భారతదేశ సైనికుల దెబ్బతినని ధైర్యానికి, అచంచలమైన దేశభక్తికి, త్యాగానికి, నిబద్ధతకు అద్దం పట్టే రోజు అని సిద్దార్థ స్కూల్స్ డైరెక్టర్,జిల్లా స్కౌట్స్ అండ్ గైడ్స్ కమిషనర్ బియ్యల హరిచరన్ రావు మాట్లాడుతూ కార్గిల్ యుద్ధ నేపథ్యం 1999 సంవత్సరంలో వేసవి కాలంలో, భారత్-పాకిస్తాన్ సరిహద్దులో ఉన్న కశ్మీర్ ప్రాంతంలోని కార్గిల్ సెక్టార్లో పాకిస్తాన్ పీఓకే (పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్) ప్రాంతం నుండి పంపిన దుండగులు, దుస్తులు మార్చుకున్న పాక్ సైనికులు మన దేశానికి చెందిన వ్యూహాత్మక గిరి ప్రాంతాలను ఆక్రమించి, అక్రమంగా చొరబడి బంకర్లు నిర్మించడం ప్రారంభించారు. ఇది భారత సార్వభౌమత్వంపై నేరుగా విరుచుకుపడిన దాడిగా కేంద్రం గుర్తించింది.అనూహ్యంగా దాడులకు పాల్పడిన పాక్ దుష్ట శక్తులను వెనక్కి తోసేందుకు భారత సైన్యం "ఆపరేషన్ విజయ్" అనే వ్యూహాత్మక సైనిక చర్యను చేపట్టింది. 1999 మే 8న మొదలైన యుద్ధం 60 రోజులపాటు సాగి, 1999 జులై 26న పాక్ దళాలను పూర్తి స్థాయిలో వెనక్కి తోసేసి భారత త్రివిధ దళాలు విజయం సాధించాయి అట్టి ధైర్యంతో భారత సైన్యం కార్గిల్ ఎత్తైన పర్వత శ్రేణులను తిరిగి ఆక్రమించింది.

**యుద్ధం వెనుక ఉన్న త్యాగాలు**

ఈ యుద్ధంలో 527 మంది భారత సైనికులు వీర మరణం చెందగా, వెయ్యికిపైగాగాయాలపాలయ్యారు. ప్రతి ఒక్క సైనికుడు దేశం కోసం తన ప్రాణాన్ని అర్పించాడు. వీరిలో మేజర్ విజయంత్ థాపర్, కెప్టెన్ విక్రమ్ బాత్రా, లెఫ్టినెంట్ అనిల్ కౌశిక్ వంటి వీరులు తమ ధైర్య సాహసాలతో భారత ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. "యే దిల్ మాంగే మోర్" అన్న విక్రమ్ బాత్రా మాటలు దేశభక్తిని నింపే పదంగా మారాయి.

**పరమవీరచక్రాల కథనాలు**

కార్గిల్ యుద్ధంలో అత్యున్నత సైనిక బహుమతి పరమవీరచక్ర నలుగురు సైనికులకు లభించింది. వీరిలో మేజర్ విక్రమ్ బాత్రా (మరణానంతరం), లెఫ్టినెంట్ మనోజ్ కుమార్ పాండే (మరణానంతరం), గ్రెనేడియర్ యోగేంద్ర సింగ్ యాదవ్, నాయిక్ సుబేదార్ సనజయ్ కుమార్ లు ఉన్నారు. వీరి త్యాగాలు దేశభక్తికి చిహ్నాలుగా నిలిచాయి.

**భౌగోళికంగా కార్గిల్**

కార్గిల్ ప్రాంతం 16,000 అడుగుల ఎత్తులో ఉండే ప్రాణాంతకమైన వాతావరణం కలిగిన ప్రదేశం. అక్కడ ఆక్సిజన్ తగ్గిపోతుంది, ఉష్ణోగ్రతలు -15ళీ%జ% నుంచి -50ళీ%జ% వరకు పడిపోతాయి. అలాంటి పరిస్థితుల్లో భారత సైనికులు అమితమైన ధైర్యంతో శత్రువులపై దాడులు చేసి గెలిచారు. ఇవి సాధారణ మానవ శక్తికి అతీతంగా చెప్పవచ్చు.

**దేశభక్తికి ప్రతిరూపం**

కార్గిల్ విజయ్ దినోత్సవం మన దేశ యువతకు స్ఫూర్తిదాయక దినంగా ఉండాలి. నేడు యువత తాత్కాలిక విజయం, స్వార్థం పైనే దృష్టి పెట్టే రోజుల్లో, దేశం కోసం నిస్వార్థంగా ప్రాణాలు అర్పించిన వీరుల జ్ఞాపకాలు, వారికి మన నివాళులు, దేశభక్తి విలువల పట్ల అవగాహన కలిగించాలి. తమ సైనికుల కోసం అహర్నిశలు ఎదురుచూసే తల్లులు, భార్యలు, పిల్లల బలిదానాన్ని కూడా మరువకూడదు. ప్రభుత్వ విధానాలు ప్రభుత్వం ఈ రోజు "కార్గిల్ విజయ్ దివస్"ను అధికారికంగా ఢిల్లీలోని ఇండియా గేట్ లో అమర్ జవాన్ జ్యోతి వద్ద, అలాగే ద్రాస్ లో ఉన్న కార్గిల్ వార్ మెమోరియల్ వద్ద ఘనంగా నిర్వహిస్తుంది. ప్రధానమంత్రి సహా కీలక నాయకులు, సైనిక అధికారులు, వీరజవాన్ల కుటుంబ సభ్యులు పాల్గొని నివాళులు అర్పిస్తారు.

**మన బాధ్యత**

ఈ విజయ దినోత్సవాన్ని కేవలం ఓ ఘట్టంగా కాకుండా, సైనికుల త్యాగాన్ని గుర్తు చేసే సందేశంగా జరుపుకోవాలి. విద్యార్థులు, పౌరులు, యువత %-% అందరూ దేశం పట్ల ప్రేమను పెంపొందించుకోవాలి. సైనికుల త్యాగాన్ని గుర్తు చేసుకోవడమే కాకుండా, దేశ సమగ్రత, భద్రత కోసం మన పాత్రను ఆవిష్కరించాల్సిన సమయం ఇది.

**మన ఘన వీరులకు నివాళి**

ఈ రోజు మనం మనం నిద్రపోయే సమయంలో, సరిహద్దుల్లో కాపలా కాస్తున్నసైనికులనుస్మరించుకోవాలి. వారి నిద్ర లేని నిద్రే మనకు శాంతి నిద్రను ఇచ్చే మూలకారణం. దేశానికి రుణపడి ఉన్నాం అని తెలుసుకుని, ఈ కార్గిల్ విజయ్ దివస్‌ను మనం కేవలం ఒక ఉత్సవంగా కాకుండా, దేశ భక్తి ప్రేరణగా మార్చుకుందాం. చివరగా కార్గిల్వీరులకుశతకోటినమస్సులు అని ముగించారు ఈ కార్యక్రమంలో పాఠశాలలు పిల్లలు విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థుల్లో దేశభక్తిని నింపిన కార్గిల్ విజయ్ దివస్ కార్యక్రమం



**జగిత్యాల టౌన్,జూలై 26, (ప్రజాజ్యోతి)** కార్గిల్ యుద్ధంలో భారత సైనికులు ప్రదర్శించిన అమోఘమైన సాహసం, దేశభక్తి, త్యాగాన్ని గుర్తు చేస్తూ జ్యోతి హై స్కూల్ %-% ఐఐటీ అకాడమీ జగిత్యాల వారు కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ %డ% జిల్లా స్కౌట్స్ అండ్ గైడ్స్ కమిషనర్ మరియు మాజీ సైనికుడు బియ్యాల హరిచరణ్ రావు గారు మాట్లాడుతూ " కార్గిల్ యుద్ధం భారతదేశం కోసం జరిగిన అసాధారణమైన పోరాటం. ఆ యుద్ధంలో పాల్గొన్న ప్రతి సైనికుడు ధైర్యసాహసాలతో, అసిమిత నిబద్ధతతో యుద్ధ భూమిలో నిలబడి దేశాన్ని కాపాడారు. శనివారం రోజు మనం భద్రంగా జీవించగాలగడానికి వారే కారణం అని అన్నారు.మన విద్యార్థులు కేవలం పుస్తక జ్ఞానం మాత్రమే కాకుండా, దేశభక్తి, సేవా దృక్పథం, క్రమశిక్షణ వంటి విలువలతో ఎదగాలి. స్కౌట్స్ అండ్ గైడ్స్ ఉద్యమం ఈ లక్ష్యాలను అందించడంలో కీలకంగా పనిచేస్తుంది అని అన్నారు.ఈ తరం పిల్లలు సోషల్ మీడియా, గేమ్స్ లో కాకుండా దేశ చరిత్ర, సైనికుల జీవితం పట్ల ఆసక్తి పెంచుకోవాలి. సైనికులు ఎటువంటి కఠినమైన వాతావరణంలో పోరాడారో తెలుసుకుంటే, మన బాధ్యత ఎంత గొప్పదో తెలుస్తుంది.అదే విధంగా ఈరోజు స్కూల్ విద్యార్థులు నిర్వహించిన పరేడ్, దేశభక్తి గీతాలు, ప్రదర్శనలు ఎంతో హృద్యంగా ఉన్నాయి. వీటిని చూస్తుంటే, మన యువత దేశ భవిష్యత్తు గురించి ఆశాజనకంగా అనిపిస్తుంది అని అన్నారు.దేశం కోసం త్యాగం చేయాలన్న తపన ఉండాలి. ప్రతి విద్యార్థి తనలో దేశానికోసం సేవ చేయాలన్న ఆలోచన పెంచుకుంటే, అది నిజమైన విద్యకు నిదర్శనం.ఇలాంటి కార్యక్రమాలు ప్రతి పాఠశాలలో జరగాలి. ఇవి విద్యార్థుల్లో నేతృత్వం, బాధ్యత, దేశప్రేమ వంటి విలువలను కలిగిస్తాయి అని అన్నారు.ఈ సందర్భంగా స్కౌట్స్ విద్యార్థులు దేశభక్తి నినాదాలు, పోస్టర్లు, గీతాలు ప్రదర్శించారు. బియ్యాల హరిచరణ్ రావు విద్యార్థుల ప్రదర్శనను ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్కౌట్స్ అండ్ గైడ్స్ కార్యదర్శి మధు సుధన్ పాఠశాల డైరెక్టర్స్ బియ్యాల హరి చరణ్ రావు, శ్రీధర్ రావు, మౌనిక రావు, అజిత ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# "భయంతో కూడిన గౌరవం లేకుండా విలువల పరిరక్షణ అసాధ్యం

## మర్యాద, విలువ, భయం అనేవి మనిషిని మనిషిగా నిలబెడతాయి"

### ప్రొఫెసర్, సామాజిక వేత్త డా. గంప విజయకుమార్



**జగిత్యాల,జులై26,ప్రజాజ్యోతి**

నేటి కాలంలో మనిషి ప్రవర్తన, సంస్కార స్థాయి, విలువలు అన్నీ క్రమంగా పతనమవుతున్న నేపథ్యంలో మర్యాద, విలువ, భయం అనే మూల్యాలు సమాజ నిర్మాణానికి ఎంతగానో అవసరమని గుర్తించాల్సిన అవసరం ఉంది. మనిషి లోపల భయంతో కూడిన గౌరవం లేకపోతే, అతను విధ్వంసానికి కారణమవుతాడు. మనం పాశవికత్వాన్ని అరికట్టే మార్గం మర్యాదను, విలువలను, భయాన్ని కలగజేసే విధంగా ఉండాలి. మర్యాద అనేది వ్యక్తికి ఇచ్చే మానసిక గౌరవం. అది మాటల్లో కాదు, మన ప్రవర్తనలో ప్రతిబింబించాలి. చిన్నవారి పట్ల ప్రేమతో, పెద్దవారి పట్ల గౌరవంతో ప్రవర్తించడం మన సంస్కృతి. పాఠశాలల నుండి ప్రారంభమయ్యే ఈ గుణం కుటుంబాల్లోతల్లిదండ్రుల నుంచి రావాలి. "అది నీకు మంచిది కాదు" అని చెప్పే పెద్దవారిని తక్కువ చేయకుండా, "వారు తమ అనుభవాల ఆధారంగా హెచ్చరిస్తున్నారు" అనే భావన పెంపొందించాలి. మర్యాద మన ఆత్మగౌరవానికి చిహ్నం. విలువలు అనేవి మన జీవన ప్రమాణాలు. నమ్మకంతో జీవించడం, ధర్మాన్ని పాటించడం, దురాశను అణచడం, నిజాయితీగా జీవించడమే విలువల సారాంశం. ఇవి మానవాళికి ఒక దిశగా మారుతాయి. మనం మన పిల్లలకి విలువలను నేర్పకపోతే, వారు ధనాన్ని, హోదాను మాత్రమే లక్ష్యంగా పెట్టుకుని, జీవితం లోతులను గ్రహించలేరు. విలువలు ఉన్నవాడే నిజమైన విజేత. ఆ విలువలు మనం మాటల్లో కాదు, మన నడవడికల ద్వారా చూపాలి. భయం అనేది తప్పుకాదు. అది నియమానికి లోబడే శక్తి. ఇది ఇతరులను భయపెట్టడాన్ని సూచించదు. ధర్మానికి భయపడటం, బంధాలకు భయపడటం, మన తప్పులకి తలవంచే నైతికత %-% ఇవే నిజమైన భయం. పెద్దవారి తిట్టుకు భయపడాలి, గురువుల ఆజ్ఞలను ఉల్లంఘించడానికి భయపడాలి, చట్టానికి, సమాజ నైతికతకు భయపడే అలవాటు పెరగాలి. ఇలాంటి భయమే మనిషిని శ్రమపట్ల, బాధ్యతపట్ల, నియమపాలన పట్ల కట్టుబాటుతో ఉండేలా చేస్తుంది. భయం లేకపోతే, సమాజం అనాగరికతవైపు పయనించకుండా ఎలా అడ్డుకుంటాం? ఒక మనిషిలో భయం లేకపోతే అతడు శిక్షలకూ నిర్లక్ష్యంగా మారుతాడు. మర్యాద తెలియకపోతే అతడు దూకుడుగా మారుతాడు. విలువలు లేనివాడు అవసరం కోసం ఎంతకైనా దిగజారతాడు. ఇవన్నీ కలిసే మనిషిని మానవతా ధర్మానికి ఉదాహరణగా నిలబెడతాయి. ఇవి లేకుంటే మనం విద్యా వ్యవస్థలైనా, రాజకీయ వ్యవస్థలైనా, కుటుంబబంధాలైనా ఏదీ నిలబడదు. ప్రతి తల్లి తండ్రి, ప్రతి గురువు, ప్రతి నాయకుడు ఈ మూడు అంశాలను నిత్యం బోధించాలి. తార్కికతతో కాక, అనుభూతితో. నేటి సమాజంలో "నన్ను ఎవడైనా అడగాలంటే అడుగాలి", "నాకేం భయం లేదు", "వయసు పెద్దవాడైనా నేనేం తక్కువ?" వంటి భావాలు అనైతిక స్వేచ్ఛకు సంకేతాలు. ఇవి వృద్ధిని చూపడం కాదు, వ్యక్తిత్వ పతనానికి సంకేతం. ఇటువంటి మనస్తత్వాలను మారుస్తేనే మనం శాంతియుత, విలువలతో కూడిన భవిష్యత్తుని చూడగలుగుతాం. కాబట్టి, ప్రతి కుటుంబం, ప్రతి బడి, ప్రతి గుడి, ప్రతి ప్రభుత్వ వ్యవస్థ %-% ఈ మూడు శక్తులను, అంటే మర్యాద, విలువ, భయం అనే త్రిసూత్రిని బోధించడంలో ముందుండాలి. ఇవి లేకపోతే మనకు మనుగడ లేదు. ఇవి ఉన్నపుడే మనం మానవాళిని కాపాడగలుగుతాం. మనలో ఉన్న భయంతో కూడిన గౌరవం మనల్ని నడిపించాలి. మన విలువల వల్ల మన సంఘానికి గౌరవం రావాలి. మన మర్యాద వల్ల మన చరిత్ర మెరుగవ్వాలి. అదే నిజమైన జీవిత విజయవంతతకు మార్గం.

**ప్రొఫెసర్ డా. గంప విజయకుమార్**
**విద్యావేత్త, రచయిత,**
**మానసిక శాస్త్రవేత్త, మోటివేషనల్, సామజిక వేత్త ఉపన్యాసకుడు.**
**7013123247**

# అర్హులైన పేద ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి

## పదేళ్లుగా ఎదురు చూస్తున్న రేషన్ కార్డుల కల నెరవేరింది

## 62 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేసిన

## రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**జగిత్యాల అర్బన్,జులై 26, (ప్రజాజ్యోతి)**

ధర్మపురి నియోజకవర్గంలోని పెగడపల్లి మండలంలో రాజరాజేశ్వర కళ్యాణ మండపంలో శనివారం రోజున అర్హులైన 4,468 లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులను జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తో కలిసి పంపిణీ చేశారు.గత పదేళ్లుగా ఎదురుచూస్తున్న రేషన్ కార్డుల కల నెరవేరిందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు.అదే విధంగా 62 మంది లబ్ధిదారులకు 62,07,192 విలువగల రూపాయల కళ్యాణ లక్ష్మి చెక్కులను మంత్రి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గంలోని మండల పరిధిలో రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిర్వహించాలని ఆదేశించారు. అలానే రేషన్ కార్డు రాని వారు కంగారు పడాల్సిన పని లేదని, రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని, కార్డు రాని వారు మీసేవాలో కానీ లేదంటే ప్రజాపాలనలో మరో సారి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. తెలంగాణలో దాదాపు 10 సంవత్సరాల తర్వాత.కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వం పంపిణీ చేసే రేషన్ కార్డులో కొత్త పేర్లను కూడా కలిపేందుకు అవకాశం కల్పించామని తెలిపారు. వాటన్నింటిని పరిశీలించిన తర్వాత అర్హులైన వారికి మళ్లీ కార్డులు పంపిణీ చేస్తామని వెల్లడించారు. ఇప్పటికే ఎన్నోసార్లు దరఖాస్తు చేసుకున్నప్పటికీ అందని కార్డులు ఇప్పుడు వారి చేతుల్లోకి రానుండటంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ధాన్యం, నిత్యావసర వస్తువులు తక్కువ ధరకు అందించేందుకు ఈ కార్డులు కీలకం కానున్నాయి.రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ దిశగా చేసిన మరో గొప్ప అడుగు అని పలువురు పేర్కొంటున్నారు. తద్వారా మరిన్ని పేద కుటుంబాలు ప్రభుత్వ ప్రోత్సాహక పథకాల నుండి లబ్ధిపొందే అవకాశం కలుగనుంది.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.ఎస్. లత, జగిత్యాల ఆర్డీఓ మధు సుధన్, డిఆర్డిఓ రఘువరన్, ఎంపిడిఓలు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# 42 శాతం రిజర్వేషన్లు పొందడం బీసీల హక్కు

## మాజీ మంత్రి జీవన్ రెడ్డి

**జగిత్యాల, జూలై 26,(ప్రజాజ్యోతి)**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ 42 శాతం రిజర్వేషన్లు పొందడం బీసీల హక్కు.శాసనసభ,శాసన మండలి లో బీసీ రిజర్వేషన్ల పై బిఆర్ఎస్, బీజేపీ పార్టీలు సుముఖత వ్యక్తం చేసాయి.గవర్నర్ బీసీ రిజర్వేషన్లపై ల పై కేంద్ర హోమ్ శాఖ కు నివేదించాల్సిన అవసరం లేదు గవర్నర్ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాలకు రాజముద్ర వేయిలి కేంద్రం 9 వ షెడ్యులు లో బీసీ ల కు కల్పించాల్సిన 42 శాతం రిజర్వేషన్ల ను చేర్చడానికి నాన్చివేత దోరాణి అవలంబిబిస్తుంది.బిజెపి నాన్చివేత ధోరణితో బీసీ ల కు అన్యాయం గవర్నర్ కేంద్రానికి ఏజెంట్ కాదు.రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాలను అమలు చేయడం అయిన బాధ్యత అసెంబ్లీ, శాసనమండలిలో అనుకూలంగా వ్యవహరించిన బిజెపి నాయకులు కేంద్రంలో తమ బాధ్యత ను నిర్వర్తించడం లేదు.విజ్ఞులైన కిషన్ రెడ్డి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు బీసీలకు దక్కాల్సిన 42 శాతం రిజర్వేషన్ పై అడ్డుపడుతున్నారు.బీసీ రిజర్వేషన్ హిందూ, ముస్లింల కు సంబంధించిన విషయం కాదు.

# శ్రీ శ్రీనివాస ఆంజనేయ దేవాలయంలో సత్సంగ కార్యక్రమం

**జగిత్యాల, జులై 26,(ప్రజాజ్యోతి)**



జగిత్యాల పట్టణంలో కూరగాయల మార్కెట్లోని శ్రీ శ్రీనివాస, ఆంజనేయ, భవాని శంకర దేవాలయంలో శనివారం రోజున సత్సంగ కార్యక్రమాన్ని పున: ప్రారంభించారు. పట్టణంలోని వివిధ సత్సంగాల సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సత్సంగం జగిత్యాల కీర్తి కిరీటంలో మరో కలికితురాయి అవుతుందనడం లో అతిశయోక్తి లేదని ఆలయ అర్చకులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు రాజన్న శర్మ, శశి శర్మ, ఆలయ నిర్వాహకులు బా శెట్టి లవ కుమార్, మంచాల రాంగోపాల్, గౌరిశెట్టి రాజు, సత్సంగు నిర్వాకులు గుడి కందుల వెంకన్న, ఆకు బత్తిని గౌరి శ్రీనివాస్, పల్లెర్ల ఉమాపతి, జిల్లా ప్రభాకర్, ఎలగందుల రాజు, వ్యాఖ్యాత పాం పట్టి రవీందర్, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం, భక్తులు మాతలు భజనపరులు తదితరులు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలను కలిసి పరామర్శించిన జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావసంత సురేష్

**జగిత్యాల అర్బన్,జూలై 26, (ప్రజాజ్యోతి)**



జగిత్యాల పట్టణంలో శనివారం రోజున పలు ఆత్మీయ కుటుంబాలను నాయకులతో కలిసి పరామర్శించిన జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత 10 టీవీ రిపోటర్ జహీర్ కి గుండె శాస్త్ర చికిత్స జరగదా వారిని పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకు న్నారు.జగిత్యాల పట్టణ మాజీ కోఆప్షన్, రియాజ్ మామ మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.జగిత్యాల పట్టణం చెందిన అరె కటిక సంఘ మాజీ అధ్యక్షుడు కోయల్కర్ భూమన్న మరణించగా వారి కుటుంబ సభ్యుల పరామర్శించారు.వారి వెంట మాజీ కౌన్సిలర్ దేవేందర్ నాయక్ పట్టణ ఉప అధ్యక్షుడు వొళ్ళం మల్లేశం సదర్ చైర్మన్ మహమ్మద్ రియాజ్ ఖాన్ నాయకులు దయాల మల్ రెడ్డి ఐల్నేనివెంకటేశ్వర్ రావు సాగి సత్యం రావు ఏయంసీ మాజీ వైస్ చైర్మన్ ఆసిఫ్ ప్రతాప్ అత్తినేని నరేష్ అగ్గర్ ఖాన్ షార్జిల్ ఫహద్ మహమ్మద్ వసీం జావిద్ భారత్ సల్మాన్ వహీద్ గణేష్ తదితరులు ఉన్నారు.